KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

| చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం |
| --- | --- | --- |
| కర్నూలు | కడప | నెల్లూరు |

మంగళవారం 2 జూన్ 2026 పేజీలు 16

## పెన్నఅహోబలం దేవస్థానాన్ని సందర్శించిన
# కమిషనర్ రామచంద్రమోహన్



- దేవస్థానంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు
- భక్తుల అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలని సూచించారు

2



## తిరుపతిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్...
### పారిశుధ్యానికి ప్రత్యేక ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్
- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం ఆపరేషన్ క్లీన్ స్వీప్
- తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**

రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్.ఎస్. నగర్ 22వ డివిజన్‌లో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి లతో కలసి సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ఒక నెలపాటు నాలుగు బృందాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిమిత ప్రాంతాలను ఎంపిక చేసి ..మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు
# 315 అర్జీలు

- వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 01**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని ..మిగతా 2లో

## భరోసా పెన్షన్స్ పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే... కలెక్టర్



**తిరుపతి ప్రతినిధి)మనసులో మాట జూన్ 1**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాలరెడ్డి పల్లిలో గల దుర్గా నగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ..మిగతా 2లో



## మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

2

- రైతాంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- రైతు సంఘం, సిపిఐ నాయకుల డిమాండ్

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 315 అర్జీలు

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ 187, సర్ఫ్ 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 6, హోంశాఖ 25, పంచాయతీ రాజ్ 18, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ 12, రూరల్ డెవలప్మెంట్ 4, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 1, ఏపీఎస్పీడీసీఎల్ 3, ఏపీఎస్ఆర్టీసీ 1, సివిల్ సప్లై 2, తుడా 4, గ్రౌండ్ వాటర్ 1, స్కూల్ ఎడ్యుకేషన్ 5, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ 10, నీటి వనరులు 2, ఉద్యాన శాఖ 3, డిజేబుల్ వెల్ఫేర్ 2, ఫ్యామిలీ వెల్ఫేర్ 2, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ 1, మత్స్యశాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 1, దేవాదాయశాఖ 1, ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ 1 మొత్తం 315 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

---

# పెన్నఅహోబలం దేవస్థానాన్ని సందర్శించిన కమిషనర్ రామచంద్రమోహన్

**నంద్యాల, జూన్ 1 (మనసులో-మాట ప్రతినిధి) :**



ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ సోమవారం పెన్నఅహోబలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి, దేవస్థాన అభివృద్ధి, భక్తుల సౌకర్యాల మెరుగుదల కొరకు అధికారులకు పలు సూచనలు చేశారు. దేవస్థానంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, దేవస్థాన అభివృద్ధి, భక్తుల సౌకర్యాల విస్తరణకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌పై సమగ్రంగా చర్చించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దేవస్థానం పరిధిలోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా మొక్కల పెంపక కార్యక్రమాలు నిర్వహించి, దేవస్థాన భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకొని, వాటి ద్వారా లభించే ఆదాయ వనరులను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని కమిషనర్ రామచంద్రమోహన్ సూచించారు. ఈ సందర్భంగా దేవస్థాన నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి, దేవస్థానం మరింత అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

---

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)



ఇంటెన్సివ్ మోడ్‌లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, పారిశుధ్య సమస్యల పరిష్కారం చేయడం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం అని వివరించారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సుమారు 25 కిలో మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్, 65 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు ఉన్నాయని, వీటిలో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు.డ్రైనేజీలు మూసుకుపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అలాగే దుర్వాసనలు, కాలనీల్లోకి నీరు చేరడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు.గత వారం ఒక బృందం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించగా, రాబోయే రెండు వారాల్లో మిగిలిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పనులు కొనసాగుతాయని తెలిపారు. అయితే పరిశుభ్రత కార్యక్రమం కేవలం కార్పొరేషన్ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, చెత్త వర్గీకరణను 100 శాతం అమలు చేయాలని కోరారు. చెత్తను వేరు చేయకుండా ఇస్తే తిరిగి భారీ చెత్త కుప్పలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లో అన్ని మున్సిపాలిటీల పరిధిలోని లెగసీ డంపులను తొలగించామని, ఆ విజయాన్ని కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గత ఏడాది తిరుపతి కార్పొరేషన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును సాధించిందని గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సమిష్టి కృషి వల్లే ఈ గౌరవం లభించిందని, ఈ ఏడాది కూడా ఉత్తమ స్థానాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు. జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.., గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల కింద ప్రతి నెలా రూ.8 కోట్ల 19 లక్షల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని అన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అదనపు ఖర్చులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1**




మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలురైతులకు ఎరువులు, విత్తనాలను 90 శాతం సబ్సిడీపై అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.మురళి,సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి పంటకు సరైన ధరలు లేక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాల్లో అత్యధికంగా రైతులు మామిడి పై ఆధారపడి బతుకుతున్నారని, మామిడి కి గిట్టుబాటు ధర లేక మూడు సంవత్సరాలుగా మామిడి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాలవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకనేరేతనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్ లు ప్రారంభమవుతున్న ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీలో అందించడంలో వైఫల్యం చెందుతున్నారని దుయ్యబట్టారు. రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఆర్థిక భారం తగ్గించేలా ఎరువులు, విత్తనాలను 90 శాతం ప్రభుత్వమే సబ్సిడీతో అందించాలని కోరారు. అలాగే కౌలురైతులను గుర్తించి వారికి కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి సమర్పించారు. ధర్నాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు మునిరత్నం, మామిడి రైతుల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, గోవిందస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, రాధాకృష్ణ, నగర కార్యదర్శి జిల్లా విశ్వనాధ్, నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నాయకులు పద్మనాభ రెడ్డి, ఎన్ డి రవి, శివ, మహేష్, శ్రీనివాస్ రైతులు, కౌలురైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట

## శ్రీ పరశురామేశ్వర స్వామిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**ఏర్పేడు (గుడిమల్లం) జూన్ 1 (మనసులో మాట) :**

భారతదేశంలో తొలి శివాలయంగా గుర్తింపు పొందిన శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయంను సోమవారం చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో స్పీకర్‌కు ఆలయ ముఖద్వారం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆలయ చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని ఆలయ కమిటీ స్పీకర్‌కు అందజేసింది. దర్శనం అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, ఆలయ కండువా, దుశ్శాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల విజయ్ కుమార్, ఆలయ చైర్మన్ గిరినాయుడు, ఈవో మునిశేఖర్, ఆలయ కమిటీ సభ్యుడు పల్లం రాజకుమార్ నాయుడు, వేద పండితుడు వంశీకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**ఏర్పేడు జూన్ 01 (మనసులో మాట) :**

ఎర్పేడు మండలం, సీతారాంపేట, ఆమందురు, దుగ్గిపేరి గ్రామం, మన్నసముద్రం ఎస్సీ కాలనీ మరియు కోబాక గ్రామాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, గాలి కృష్ణవేణి, గుణ యాదవ్, రమణ, రాచేటి సుబ్రహ్మణ్యం, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ



పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వీఆర్వో మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డ్యాం మట్టి కట్ట ఎత్తు పెంచాలి.. జలాశయంలో రివిట్మెంట్ నిర్మించాలి





- బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ డిమాండ్

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 01:**

కండలేరు డ్యామ్ డీప్ కోర్స్ వద్ద కృంగిన మట్టి కట్టను యదార్థ స్థితికి తీసుకురావాలని, కండలేరు డ్యామ్ మట్టి కట్ట 8 10 కిలోమీటర్ల మధ్య జలాశయం అడుగు భాగంలో రివిట్మెంట్ లేనందున క్లే బ్లాంకెట్ కోసుకుపోతుంది. ఈ అత్యవసర పనులను ప్రభుత్వం విస్మరించడంపై బీజేపీ నేత మిడతల రమేష్ అ సహనం వ్యక్తం చేశారు. డీప్ కోర్స్ వద్ద డ్యామ్ 89 మీటర్ల ఎత్తు వ నిర్మాణం జరగలేదని ఇప్పుడు ఎత్తు పెంచుతున్నామని తెలుగు గంగ ఎస్ఈ వాదించారు. 2011 లో 1.2 మీటర్లు మట్టి కట్ట క్రుంగడం పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ సెల్ కు ఫిర్యాదు చేశామని రమేష్ వాదించారు.జలాశయంలో నీరు ఉన్నందున రివిట్మెంట్ నిర్మాణం చేయలేకుండా ఉన్నామని ఎస్ఈ పేర్కొనగా డ్యాంలో నీరులేని సమయంలో కూడా పనులు చేపట్టకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని రమేష్ వాదించారు. కండలేరు మట్టికట్ట ఎనిమిది పది కిలోమీటర్ల మధ్య గతంలోనే 1.3 మీటర్ల క్రిందకు కృంగిపోయిందని, జలాశయంలో 85 మీటర్ల ఎత్తులో 68 టీఎంసీల నీటి నిల్వ ఉన్నప్పుడు డ్యాం మట్టికట్ట జలాశయ ప్రమాణాల ప్రకారం 89 మీటర్లు ఎత్తులో అంటే నాలుగు మీటర్లు మట్టికట్ట నిర్మాణం ఉండాలి. ఆ విధంగా నిర్మించిన మట్టికట్ట 1.3 మీటర్లు కృంగి పోయింది. డ్యాము ఒరిజినల్ ప్రొఫైల్ కు ( యదార్థ స్థితికి ) తెచ్చేందుకు అధికారులు ప్రభుత్వాలు నిధులు లేవని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. 68 టీఎంసీల జలాశయంలో పెద్దపెద్ద అలలకు రివిట్మెంట్ తట్టుకోలేకుండా ఉంది. జలాశయం డీప్ కోర్స్ భాగంలో మెటల్ ఫిల్టర్ సాండ్ ఫిల్టర్ దెబ్బతిన్నాయి, క్లే బ్లాంకెట్ సైతం కోతకు గురవుతోంది. ( రెండు టీఎంసీల నీటి నిల్వ ఉన్న కనిగిరి రిజర్వాయర్లో చిన్నపాటి అలలకు రెవిట్మెంట్ ముక్కలైపోతోంది ) డౌన్ స్ట్రీమ్ లోను అక్కడక్కడ రేవిట్మెంట్ దెబ్బతిందన్నారు. జలాశయాన్ని ప్రతిష్టపరిచి ఒరిజినల్ ప్రొఫైల్( యదార్థ స్థితికి ) తీసుకువచ్చే పనులు చేయడం లేదన్నారు. కాసుల కోసం కమిషన్ల కోసం చేసే పనులు పక్కన పెట్టి కృంగిన మట్టి కట్టను యదార్థ స్థితికి పటిష్ట పరచాలి. 8 10 కిలోమీటర్ల మధ్య డ్యామ్క్రింద భాగం దెబ్బతింటున్నందున ప్రతిష్టపరిచే చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నందిగట్ల రాజేశ్వరి,పొట్లూరు శ్రీనివాసులు, సృజన, ఆదినారాయణ, పద్మావతి, చింత గింజల సుబ్రమణ్యం, ప్రభాకర్ యాదవ్, టి శ్రీనివాసులు,మాల్యాద్రి, అల్లూరు నాగేంద్ర సింగ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మేర్లపాకలో డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు

**మేర్లపాక (ఏర్పేడు) జూన్ 01 (మనసులో మాట) :**



తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "డ్రగ్స్ పై దండయాత్ర-2.0" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామ సమీపంలోని పుష్పిత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ప్రత్యేక డ్రగ్ అవగాహన, పరీక్షా కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాలు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సూచనల మేరకు అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఆర్ల శ్రీనివాసరావు నేతృత్వంలో, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. "పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం" నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రగ్ డిటెక్షన్ బస్సు, ఆధునిక గంజాయి గుర్తింపు కిట్ల సహాయంతో 300 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొదటిసారి పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారికి కౌన్సెలింగ్, రిహాబిలిటేషన్ సౌకర్యాలు కల్పిస్తామని, రెండోసారి కూడా పాజిటివ్‌గా తేలితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏర్పేడు ఇన్‌స్పెక్టర్ శ్రీకాంతరెడ్డి, ఎస్ఐ రవిప్రకాశ్, పోలీసు సిబ్బంది, పుష్పిత్ ఇండస్ట్రీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి. రామకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# వారాహి విద్యా వికాస్ పాఠశాలలో చెస్ పోటీలు...

- – విజేతలకు బహుమతుల ప్రదానం

**గూడూరు ( మనసులో మాట ) జూన్ 01:**

గూడూరు పట్టణం,స్థానిక వారాహి విద్యా వికాస్ స్కూల్ నందు "చెస్ కింగ్స్ అకాడమీ" (Chess King's Academy) ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. వారాహి స్కూల్ మేనేజ్‌మెంట్ చెస్ కింగ్ అకాడమీ శీను పర్యవేక్షించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా "ప్రగతి సేవా సంస్థ" అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ విచ్చేశారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ పి. మౌనిష్ మరియు ముఖ్య అతిథి కడివేటి చంద్రశేఖర్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలన్నారు. చదరంగం లాంటి ఆటలు మేధో వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఇందిరాని, మరియు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నెర్రి కాలువ ఆక్రమణలకు శాశ్వత పరిష్కారం ఏది..??

- సూళ్లూరుపేట పట్టణం లోని మురుగు నీళ్లు నెర్రి కాలవలోకి
- ఇది మంచినీటి కాలువ లేక మురుగునీళ్ల కాలువ

**సూళ్లూరుపేట మే 31(మనసులో మాట):**

సూళ్లూరుపేట నడి బొడ్డున ఉన్నా నెర్రి కాలవ ఆక్రమణలకు గుర్తై 8000 వేల ఎకరాల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. నెర్రి కాలవ ఒడ్డున అనేక మంది కాలువను ఆక్రమించుకొని పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మిస్తున్న అధికారులు స్పందించడం లేదు. రైతులకు అదొక మంచి నీటి కాలువ కొన్ని వందల ఎకరాలకు వరి పైరుకు సాగునందిస్తూ ఎంతోమందికి రైతులకు నీరు అందిస్తున్న కాలువ. అది ఒకప్పటి మాట కానీ ఇప్పుడు ఈ కాలువ, మురుగు కాలువ లాగా తయారయింది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం మధ్యలో ఉన్న నెర్రి కాలువ ఈ కాలువ దొరవారిసత్రం మండలం తనియలి నుంచి



17.5 కిలోమీటర్లు నుంచి వస్తూ పట్టణ మధ్యలో నుంచి వెళ్తు తడ మండలంలోని పలు గ్రామాలు వాటంబేడు, గొల్లలమడుగు, పాముల మిట్ట, కారిజాత పల్లెపాలెం, 8000 ఎకరాల పొలాలకు సాగునీరు అందిస్తుంది. అయితే ఇప్పుడు పట్టణంలోని ఇల్లు హోటల్లు హాస్పిటల్ మురుగునీరుని ఈ కాలువలోకి వదులుతున్నారు. దీనివల్ల పంట పొలాలకు పశువులకు అలాగే పిల్లలకు వయోవృద్ధులకు ఈ నీరు తాగడం వల్ల ఎన్నో జబ్బులు వస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల ఒక రైతు మూడు ఎకరాల్లో పుచ్చ సాగు చేసి ఈ నీళ్లు వాడకం వల్ల పుచ్చ సాగు మొత్తం ఎండిపోయింది.గతంలో కూడా 2017 లో ఈ మురికి నీరు రానీయకుండా మేము మీకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని రాతపూర్వకంగా రాసిచ్చారు. రాజకీయ నాయకులు అధికారులు కళ్లబొల్లి మాటలు చెప్పి శాశ్వత పరిష్కారం చూపించలేదని, నెర్రి కాలువ గేటు దగ్గర మట్టితో మూసివేశారు. దీంతో ఆ నీరు అంతా నాగరాజు పురం లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి కనుక ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఆక్రమణకు గురి అయిన కాలువను వెడల్పు చేసి రైతులను ఆదుకోవాలని దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు

# మునిరాజానాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ

**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) జూన్ 01 (మనసులో మాట) :**

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మండలంలోని తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలోగల కత్తివారి కండ్రిగ, బసవన్నగుంట గిరిజన కాలనీలలో సోమవారం ఉదయం నుండి పింఛన్ల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావెళ్ళ మునిరాజనాయుడు,మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్, ఏజిపి కమల్ కుమార్,డిప్యూటీ ఎంపీడీవో2 భార్గవ్ పాల్గొని లబ్ధిదారులకు



ఇంటి వద్దే పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా రావెళ్ళ ముని రాజనాయుడు మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెంచిన పింఛన్లను ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దే అందిస్తున్నామని తెలిపారు. గిరిజన కాలనీల్లోని అవ్వా, తాతల యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు హైమవతి,శంకర్ నాయుడు,మణి తదితరులు పాల్గొన్నారు.

# ఊరందూరు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి జూన్ 01 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో సోమవారం ఉదయం నిర్వహించిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుండి ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర పెన్షన్ లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ సొమ్ము నేరుగా ఇంటి వద్దకే అందడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూజాత నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేసిన వృద్ధులు, మహిళలు

**తడ, జూన్ 1 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా తడ మండలంలోని సూజాత నగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, మహిళలు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పెన్షన్ అందించడం ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. వయోభారంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సేవలు తమకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని పేర్కొన్నారు. సూజాత నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత వారి జీవితాల్లో కొత్త భరోసాను నింపుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ట్రాక్టర్ దొంగలను పట్టుకున్న పోలీసులు - ఇద్దరు అరెస్ట్



**శ్రీకాళహస్తి జూన్ 01 (మనసులో మాట) :** శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు గ్రామానికి చెందిన మునివేలు అనే రైతు యొక్క సుమారు 4.50 లక్షలు విలువ కలిగిన ట్రాక్టర్ ను దొంగలించిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు శ్రీకాళహస్తి రూరల్ సీఐ ఇబ్రహీం తెలిపారు. సీఐ సమాచారం మేరకు గత నెల 20న గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో పార్క్ చేసి ఉంచిన ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలు, శ్రీకాళహస్తి డీఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టగా మే 31 సాయంత్రం విన్నమాల చంద్రశేఖర్, మద్దెల సుధీర్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి దొంగిలించబడిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది అరుణ్ కుమార్, ధనుంజయ్, భాను తేజలను ఉన్నతాధికారులు అభినందించారు.

# జెఈఈ - అడ్వాన్సడ్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం



- ఐఐటీ రూర్కీ విడుదల చేసిన జెఈఈ అడ్వాన్సడ్

**రుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :** 2026 ఫలితాల్లో తిరుపతి నారాయణ విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్థానిక ఎంఆర్ పల్లిలోని ఆ సంస్థ ఐఐటీ అకాడమిలో శనివారం జరిగిన సమావేశంలో డీన్ సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ తమ విద్యార్థి వెల్దుర్తి హర్షిత్ 360కి 308 మార్కులు సాధించి, ఓపెన్ కేటగిరీలో 15వ ర్యాంక్ తో ఆంధ్ర ప్రదేశ్ లో చదివిన విద్యార్డులలో టాపర్ గా నిలవడం గర్వకారణమని తెలిపారు. అన్వి వసంతు 198, నరేంద్రబాబుగారి మహిత్ 238, గొర్లె ప్రవీణ్ 296, మద్దిపట్ల చక్ర శ్రీకర్ 917 ర్యాంకులు ఓపెన్ కేటగిరీ లోనే సాధించినట్లు పేర్కొన్నారు. తమ విద్యార్థులు మొదటి 20 లోపు ఒకటి, మూడు వందల లోపు 4, వెయ్యి లోపు ఐదు, ఐదు వేల లోపు తొమ్మిది, పదివేల లోపు ఇరవై ఒక్క ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరీ లో సాధించడం విశేషమని, మొత్తం మీద దాదాపు వందమందికి పైగా విద్యార్థులు ఐఐటీ , నీట్ ఐఐఐటిలలో సీట్లు సాధించ బోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డిజిఎం కొండలరావు, కోర్ డీన్ ఎ. శ్రీనివాసరావు, అధ్యాపకులు ఫణీంద్ర చౌదరి, విజయ్ కుమార్, వెంకట్ కిరణ్, చిట్టిబాబు, దుర్గా ప్రసాద్, డీన్లు వేణుగోపాల్ రావు, చక్రవర్తి, ఏజీఎం గోపీచంద్ ప్రిన్సిపాల్ సుధాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

**తిరుపతి ప్రతినిధి)మనసులో మాట జూన్ 1:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాలరెడ్డి పల్లిలో గల దుర్గానగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు. జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.., గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల కింద ప్రతి నెలా రూ.8 కోట్ల 19 లక్షల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని అన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అదనపు ఖర్చులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నదే లక్ష్యం






- ఐటీఐ ప్రిన్సిపల్ రామమూర్తి

**రాజంపేట (మనసులో మాట ప్రతి-నిధి) జూన్ 1:** ఐటీఐలో విద్యను పూర్తి చేసుకుంటున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగావకాశాలు లభించాలని రాజంపేట ఐటీఐ ప్రిన్సిపల్ రామమూర్తి ఆకాంక్షించారు. జిల్లా ఐటీఐల కన్వీనర్ ఆధ్వర్యంలో జూన్ 2న కడప ఐటీఐలో నిర్వహించనున్న మెగా క్యాంపస్ ఇంటర్వ్యూలలో రాజంపేట ఐటీఐ విద్యార్థులు పాల్గొంటున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం పలు ప్రముఖ కంపెనీలలో అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, ఆయా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు ప్రదర్శించిన అభ్యర్థులకు తప్పనిసరిగా ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగం పొందిన తర్వాత కూడా నేర్చుకునే తత్వాన్ని కొనసాగిస్తూ, కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌లో విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్రెంటిషిప్ అడ్వైజర్ గంగయ్య, అధ్యాపకులు సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, ఉష్ పాల్గొన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో పాల్గొనే విద్యార్థులకు సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు..





- రూ.7 లక్షల నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మద్యం బాటిళ్లు స్వాధీనం
- ప్రధాన నిర్వాహకుడితో పాటు 10 మందిపై కేసు నమోదు..
- కడప ఇన్చార్జ్ డిఎస్పి బాలస్వామి రెడ్డి

**కడప జూన్ 1 (మనసులో మాట ):**

కడప జిల్లా పోలీసు అధికారి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడులు నిర్వహించి ప్రధాన నిర్వాహకుడితో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు కడప ఇన్‌చార్జి డీఎస్పీ ఈ. బాలస్వామి రెడ్డి తెలిపారు. కడప డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 31వ తేదీ రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రినగర్, అక్కాయపల్లిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. తనిఖీల సందర్భంగా ప్రధాన నిందితుడు ఇందిరెడ్డి జనార్ధన్ రెడ్డి తన నివాసంలో ఐపీఎల్-2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌పై ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లు, వైఫై రూటర్‌లను ఉపయోగించి వివిధ ప్రాంతాల్లో ఉన్న సబ్ బుకీలకు యూజర్ ఐడీలు, వెబ్ లింకులు పంపించి ప్రజల నుంచి డబ్బులను పందెంగా స్వీకరిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఇందిరెడ్డి జనార్ధన్ రెడ్డి (అక్కాయపల్లి) కాగా, మాధవరెడ్డి (మోడమీదపల్లి), నరేష్ (పులివెందుల), గోల్డ్ శేఖర్ (నరసరావుపేట), గుగ్గిళ్ల చాణక్య (చెన్నూరు), రెడ్డయ్యరెడ్డి (చెన్నూరు), హరినాథ్ అలియాస్ శ్రీహరి (చెన్నూరు), ఆమంచి కళ్యాణ్ చక్రవర్తి (చెన్నూరు), షేక్ ఇంతియాజ్ (చెన్నూరు), జయప్రకాశ్ అలియాస్ చంటి (చెన్నూరు) లను సహ నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు మరికొంత మంది పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బెట్టింగ్ కార్యకలాపాలకు వచ్చే వ్యక్తులను ఆకర్షించేందుకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం బాటిళ్లను అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7,00,550 నగదు, ఒక ల్యాప్‌టాప్, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక వైఫై రూటర్, ఒక నగదు లెక్కింపు యంత్రం, 750 మిల్లీలీటర్ల సామర్థ్యం గల 12 మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటిలో ఆరు గోవా మద్యం బాటిళ్లు, మరో ఆరు ఇతర బ్రాండ్ల మద్యం బాటిళ్లు ఉన్నాయని, మద్యం విలువ సుమారు రూ.1 లక్ష వరకు ఉంటుందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మద్యం బాటిళ్లను కేసు ఆస్తిగా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, అక్రమ మద్యం నిల్వ వ్యవహారాన్ని ఛేదించి కీలక ఆధారాలతో పాటు నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన కడప తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. నరసింహరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహమ్మద్ రఫీతో పాటు దాడుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ కడప ఇన్‌చార్జి డీఎస్పీ ఈ. బాలస్వామి రెడ్డి ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటారని డీఎస్పీ హెచ్చరించారు.

# అభివృద్ధి పై చర్చకు సిద్ధమా... సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు జూన్ 1(మనసులో మాట ):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు తీస్తుందని వాస్తవాలు తెలుసుకోకుండా కాకాణి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తోటపల్లి గూడూరు మండలం వరిగొండ పంచాయతీలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ జ్వాలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఎస్.టి కాలనీలో ప్రధానమంత్రి సూర్యఘర్ సోలార్ విద్యుత్ కు శంకుస్థాపన చేసి వికలాంగులకు వృద్ధులకు పింఛన్లు మరియు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాల్లో కంటే ఏపీలో పింఛన్లు సంవత్సరానికి 817కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో 38,వేల పైచిలుకు మందికి పంపిణీ చేయగా వరిగొండ గ్రామంలో ఇప్పటివరకు ఒక కోటి 56, లక్షలతో అభివృద్ధి పనులు జరిగినట్లు వివరించారు. 3, ఫేస్ విద్యుత్ సోలార్ కు 3, కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు గిరిజన సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల మాజీ మంత్రి కాకాణి తోటపల్లిలో చేసిన విమర్శలను తిప్పికొట్టారు. కాకాణికి దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. 201419 నుంచి 2025 26 లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు కోదూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబిరెడ్డి ),మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, నీటిపారుదల సంఘం అధ్యక్షులు బాబు నాయుడు, చింతా సీతారామయ్య, ఎంపీడీఓ కోవి వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ శివయ్య, సచివాలయ సిబ్బంది మరియు టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా డాక్టర్ ఎస్.కే. భాషా జన్మదిన వేడుకలు

- ఉచిత ఆయు ర్వేద వైద్య శిబిరం, రోగులకు మందులు పంపిణీ

**మదనపల్లె జూన్ 01(మనసులో మాట):**




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముస్లిం ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ గౌరవ సలహాదారులు డాక్టర్ ఎస్.కే. భాషా జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయం లో అభి మానులు, నాయకుల సమక్షంలో నిరాడంబ రంగా జరుపు కున్నారు. సోమవారం అగర్త వీధిలోని తమ కార్యాలయం నందు పుట్టినరోజు సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా హాజరైన రోగులను పరీక్షించి వారికి అవసర మైన మందులను, ఉచితంగా అంద జేయడం జరిగింది. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా వారి ఆరోగ్య సమస్యలను తెలుసు కుని ముఖ్యంగా, బిపి, షుగర్, మోకాళ్ళ నొప్పులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు అవసర మైన ఆయుర్వేద మందులను ఉచితం గా పంపిణీ చేయడం తో పాటు ఆరోగ్య నియమాలను తెలియజేశారు. అనంతరం అభి మానులు, ముఖ్య నాయకుల సమక్షం లో డాక్టర్ ఎస్.కే. భాషా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఇందులో భాగంగా హాజరైన ప్రముఖులు ఆయనకు పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆనంద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్, నాయకులు సురేంద్ర రెడ్డి లు మాట్లాడు తూ డాక్టర్ ఎస్.కే భాషా జన్మదినాన్ని పురస్క రించుకొని హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు అల్లా ఆయురారో గ్యాలను ప్రసాదించి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా తన పుట్టిన రోజున ఉచితంగా పేదలకు వైద్య సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం డాక్టర్ ఎస్ కె బాషా స్పందిస్తూ తన పుట్టిన రోజు కార్య క్రమానికి హాజరై శుభా కాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను జీవిత కాలం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసే లక్ష్యం లో భాగంగా సేవలు అందిస్తా మన్నారు. అంతేకాకుండా ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయ డానికి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అజ్మతుల్లా ఖాన్ ఫక్రుద్దీన్, వసీం తో పాటు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు లో-ఓల్టేజీ సమస్యకు పరిష్కారం



**శ్రీకాళహస్తి జూన్ 01 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన బంగారమ్మ కాలనీలో లోఓల్టేజీ సమస్యను ఎట్టకేలకు విద్యుత్ శాఖాధికారులు సోమవారం పరిష్కరించారు. విద్యుత్ తీగలు లాగి ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సరఫరా చేశారు. గత రెండేళ్లుగా బంగారమ్మ కాలనీలోని వంద కుటుంబాల వారు లోఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు రాజకీయ ఒత్తిళ్ల సాకుతో ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ తీగల ఏర్పాటు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో కాలనీ వాసులు సమస్యను ఇటీవల సీపీఎం శ్రీకాళహస్తి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. సీపీఎం పోరాటం ద్వారా ఎట్టకేలకు అధికారులు దిగొచ్చి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాలికంగా ఉన్న లోఓల్టేజీ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్ ఏడీ సుధాకర్, ఏఈ బాలాజీ పాల్గొన్నారు.

# అసాధారణ ప్రతిభకు దేశ అత్యున్నత బాల పురస్కారం

- ప్రధానమంత్రి బాల పురస్కార్–2026కు దరఖాస్తులు ఆహ్వానం,
- అన్నమయ్య జిల్లా స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ యూనిట్లకు జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి పిలుపు.



**రాయచోటి మనసులో మాట జూన్ 1 :**

భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2026 కొరకు నామినేషన్లు ఆహ్వానించబడుతున్నాయని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం రాయచోటిలోని స్కౌట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ధైర్యసాహసాలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు మరియు సంస్కృతి, విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతికత వంటి రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఈ అవార్డు ప్రదానం చేయబడుతుందన్నారు. 31 జూలై 2026 నాటికి 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలబాలికలు ఈ పురస్కారానికి అర్హులన్నారు. న్‌లైన్ నామినేషన్ ప్రక్రియ 01 ఏప్రిల్ 2026 నుండి ప్రారంభమైందని దరఖాస్తులను 31 జూలై 2026 లోగా రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ అవార్డ్స్.జిఓవి.ఇన్ ద్వారా సమర్పించాలన్నారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని స్కౌట్స్, గైడ్స్, రోవర్స్ మరియు రేంజర్స్ యూనిట్లు తమ పరిధిలో ప్రతిభావంతులైన విద్యార్థుల వివరాలను సేకరించి అవసరమైన ధ్రువపత్రాలు మరియు ఆధారాలతో నామినేషన్లను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని కోరారు. ఈ పురస్కారం దేశంలోనే బాలల కోసం అత్యున్నత గౌరవ పురస్కారంగా గుర్తింపు పొందిందని, ఎంపికైన వారికి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా సత్కారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# మత్స్యకారులందరికీ అవకాశం..



**తొండమనాడు జూన్ 1 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో తొండమనాడు చెరువు బై దేవతమ్మ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం, చేపల వేటకు సంబంధించి అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు టీడీపీ నాయకుడు కామేష్ యాదవ్ తెలిపారు. 14 గ్రామాలకు సాగునీరు అందిస్తున్న తొండమనాడు చెరువుకు సంబంధించిన మత్స్య సహకార సంఘాన్ని గత రెండు దశాబ్దాలుగా కొద్దిమంది మాత్రమే నిర్వహిస్తూ వచ్చారని, ఇతర అర్హులైన మత్స్యకారులకు అవకాశం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు జోక్యం చేసుకుని సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ప్రత్యేక అధికారి రమేష్ మాట్లాడుతూ చట్టబద్ధంగా అందరి భాగస్వామ్యంతో సంఘాన్ని నిర్వహించేలా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఏ వర్గానికీ అన్యాయం జరగకుండా, అర్హులైన ప్రతి మత్స్యకారుడికి సభ్యత్వం కల్పించి సంఘాన్ని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మత్స్యకార సంఘ సభ్యులు తేజారెడ్డి, వెంకట్‌రెడ్డి, కన్నెప్ప రెడ్డి, గంగాధరం రెడ్డి, రంగారెడ్డి, చిరంజీవి రెడ్డి తదితరులు, గ్రామ పెద్దలు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# నాయుడుపేట రెవెన్యూలో 'వైఎస్సార్సీపీ' లీలలు

- కూటమి ప్రభుత్వంలోనూ సాగుతున్న అక్రమ డిప్యుటేషన్ల హవా?!
- జనరల్ ట్రాన్స్ఫర్‌లో పెర్నాడుకు వెళ్లిన వీఆర్వో మాధవి.. పొలిటికల్ సపోర్ట్‌తో మళ్లీ జువ్వలపాలెం సచివాలయానికి డిప్యుటేషన్!



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**

రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, నాయుడుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో మాత్రం ఇంకా వైఎస్సార్సీపీ నాయకుల హవానే నడుస్తోందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. నాయుడుపేట 5వ వార్డు బీరదవాడ, జువ్వలపాలెం, కరుమంచువారి కండ్రిగ పరిధిలో వైఎస్సార్సీపీ నాయకులు తమకు అనుకూలమైన రెవెన్యూ అధికారిని అక్రమ డిప్యుటేషన్ ద్వారా నియమించుకుని, స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేసేందుకు పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ దారుణమైన రాజకీయ బదిలీ తతంగంపై బీరదవాడ గ్రామ కాపురస్తుడు, టీడీపీ నాయకుడు పనబాక చిన్న గంగయ్య (గంగాబాబు) సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి పూర్తి ఆధారాలతో కూడిన ఒక ఘాటైన వినతిపత్రాన్ని సమర్పించారు.

**దందా అడ్డుకున్నందుకే వీఆర్వో హరిబాబుపై వేటు?:**

గతంలో 5వ వార్డు, జువ్వలపాలెం, కరుమంచువారి కండ్రిగ పరిధిలో వీఆర్వోగా పనిచేసిన హరిబాబు యాదవ్ ప్రజలందరినీ సమానంగా చూస్తూ, ఉత్తమ సేవలు అందించారని గంగాబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా గతంలో వైఎస్సార్సీపీ నాయకులు దౌర్జన్యంగా గ్రావెల్ తరలిస్తుంటే.. నిబంధనల ప్రకారం హరిబాబు యాదవ్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసి అక్రమార్కులను కంట్రోల్ చేశారు. అయితే, అక్రమ దందాలకు అడ్డుగా ఉన్నాడనే కక్షతో వైఎస్సార్సీపీ నాయకులు చక్రం తిప్పి ఆయనను డక్కిలి మండలానికి బదిలీ చేయించారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**వైఎస్సార్సీపీ కటౌట్.. వీఆర్వో మాధవి బ్యాక్‌గ్రౌండ్ ఇదే!**

హరిబాబు యాదవ్ స్థానంలో జువ్వలపాలెం సచివాలయానికి తీసుకొచ్చిన వీఆర్వో మాధవి గారి నేపథ్యం పూర్తిగా వైఎస్సార్సీపీ పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్‌తో కూడుకున్నదని వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఈమె భర్త పుదూరు పంచాయతీ వైఎస్సార్సీపీ వైస్ సర్పంచ్‌గా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ జనరల్ ఏజెంట్‌గా వ్యవహరించి, ప్రస్తుతం పుదూరు వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్నారు. గతంలో ఈమె నాయుడుపేట టౌన్ ఎంఆర్ నగర్‌లో వీఆర్వోగా పనిచేస్తుండగా, జనరల్ ట్రాన్స్ఫర్లలో భాగంగా సూళ్లూరుపేట మండలం పెర్నాడుకు బదిలీ అయ్యారు. కానీ, అక్కడ డ్యూటీ చేయకుండా, వైఎస్సార్సీపీ అగ్రనాయకుల సపోర్ట్‌తో డిప్యుటేషన్ రాయించుకుని, సొంత గ్రామమైన పుదూరుకు వచ్చారు. అక్కడ స్థానికులతో విభేదాలు రావడంతో ఆరుముగం నగర్‌కు, అక్కడి నుండి ఇప్పుడు ప్రత్యేకంగా జువ్వలపాలెం సచివాలయానికి వైఎస్సార్సీపీ నేతలు ఈమెను బదిలీ చేయించుకున్నారు. ఈ అక్రమ బదలాయింపుల వ్యవహారంపై స్థానిక తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్‌ఛార్జ్‌లకు కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడం గమనార్హం.

**రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ కుట్ర – కలెక్టర్ స్పందించాలి**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో స్థానిక టీడీపీ నాయకులు అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే సంజీవయ్య వద్దకు వెళ్లి డిప్యుటేషన్ మార్చమని కోరగా.. "మీరు వైఎస్సార్సీపీకి వ్యతిరేకంగా పనిచేశారు, వైఎస్సార్సీపీ కండువా కప్పుకుంటేనే మారుస్తాను, లేదంటే మార్చను" అని మొహం మీదే చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గంగాబాబు గుర్తుచేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, వైఎస్సార్సీపీ సిఫార్సులతో వచ్చిన కుటుంబాలే ఇంకా చక్రం తిప్పడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ వీఆర్వో మాధవి మరియు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు ఒకటై రాబోయే మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, ఓటర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట మనసులో మాట జూన్ 1 :**



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట పట్టణం ఈడిగ పాలెం వార్డు 2,5 నందు పర్యటిస్తూ "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " పంపిణీ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది/ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల నిమిత్తం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను,అభివృద్ధి పనులను ప్రజలకు జగన్ మోహన్ రాజు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని చమర్తి తెలియజేశారు. అంతకుముందు పలువురు లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని స్వయంగా చమర్తి జగన్ మోహన్ రాజు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రతి నెల ఇలా పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు/ పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్/ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు / క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు/ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్/కౌన్సిలర్ రాజేష్/ప్రముఖ డాక్టర్ నవీన్ చంద్ర/ మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు/యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ/ లస్సి బాలాజీ/ ఎద్దులపల్లి బాలాజీ నాయుడు/ వార్డు అధ్యక్షులు భరత్/ జానీ బాషా/కేశవ / కరీముల్లా/సన్నప్పనేని బాలాజీ/సచివాలయ సిబ్బంది/ పలువురు పార్టీ ముఖ్య నాయకులు / పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి!

- కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, ఏదో ఒక పాత పత్రాలను సృష్టించుకోవడం కోర్టుకెళ్లడం సొంతం చేసుకోవడం ఇది కబ్జాదారుల పన్నగం

**వెంకటగిరి జూన్ 1 (మనసులో మాట):**





తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో భూకబ్జాల పర్వం కొనసాగుతూ ఉంది. ఈ ప్రభుత్వ స్థలాలు జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర ఆట స్థలం కావడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది, మరో స్థలం కాలేజీ మిట్ట ప్రాంతంలోని ఆనాటిసమితి భవనం ఉన్న స్థలం కావడం పట్టణ ప్రజలకు ఆవేదన గురిచేస్తుంది వీటిని ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు బాధిత బాధ్యతగా ప్రవర్తించడంలో అంతర్యం ఏమిటో తెలియక పట్టణ సీనియర్ సిటిజన్స్ మరియు ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ ఆందోళన చేపడుతూ రోడ్డు ఎక్కారు ఈ సందర్భంగా గ్రీవెన్స్ డేలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సభ్యులు వారి ఆవేదన వ్యక్తం చేస్తూ తాహా సిల్దార్ శిరీష కు అర్జీ ఇచ్చారు. ఇటీవల వెంకటగిరి పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన స్థలాలను ల్యాండ్ మాఫియా ఫేక్ రికార్డు తయారుచేసి కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తూర్పారబట్టింది. ఒక ముఠా సమితి స్థలాలను కాజేయడానికి ప్రయత్నిస్తే మరొక ముఠా జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ ని ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేయించుకున్నారని, వీరే త్రిభువని సెంటర్లోని అమ్మవారిపేట సర్వే నంబర్ 227/10లోని 48 సెంట్ల భూమిని కూడా కబ్జా చేసి అమ్మకాలు మొదలుపెట్టారని కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు. ప్రైవేటు వ్యక్తుల పేర్లు తొలగించి ఆన్లైన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ ని పట్టాదారుగా,అనుభవదారుగా నమోదు చేయాలని తహసిల్దార్నికోరారు. అనంతరం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పెరియవరం సర్వేనెంబర్ 1613 లో వున్న 5 ఎకరాల 29 సెంట్లు జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ స్థలానికి తప్పుడు పత్రాలతో తమ సొంతం చేసుకునేందుకు ఆన్లైన్లో 5 మంది పేర్లను నమోదు చేయించుకున్నారని అన్నారు. ఈ స్థలంపై వీరు రెండుసార్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా వీరు సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసిందని అన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ ఈ స్థలం జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందినదని ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు. ఈ పత్రాలను దాచిపెట్టి తిరిగి నకిలీ పత్రాలతో హైకోర్టులో మరొక పిటిషన్ దాఖలు చేశారని మొత్తం రికార్డుని పరిశీలించి రెవెన్యూ అధికారులు హైకోర్టుకు సమర్పించాలన్నారు. అలాగే సమితి స్థలాలను కూడా తప్పుడు పత్రాలతో కోర్టుకెళ్లిన ముఠా నకిలీ పట్టాలు తయారుచేసి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాలన్నారు. తప్పుడు పత్రాలు ఇస్తున్న అధికారులపై, తయారు చేయించుకుంటున్న మాఫియాపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని సిఐడి, విజిలెన్స్ విచారణలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు అల్లం రాజా,జి. కృష్ణారెడ్డి, వివి రమణయ్య, సిహెచ్ చిన ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## జగన్ ను యువతి యువకులు తరిమికొట్టడం ఖాయం

- ఎం సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**శ్రీకాళహస్తి జూన్ 1 (మనసులో మాట) :**



నిరుద్యోగుల పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య గారు తీవ్రంగా ఖండించారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన యువతి యువకులపై పై విషప్రచారం చేయడం అమానుషమని, కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మాట తప్పిన జగన్, నేడు డిఎస్సీ నియామకాలను విమర్శించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. యువత ఆశలను దెబ్బతీస్తున్న జగన్కు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల కల్పనలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని మాసారపు సుబ్బయ్య గారు అన్నారు. యువతి యువకులు ఏకమై జగన్ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

---

## జేఈఈ అడ్వాన్సడ్ లో అశ్వమేధ విజయకేతనం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**




జేఈఈ అడ్వాన్స్డ ఫలితాలలో జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగరవేశారని ఆ కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇస్రాత్, టిఎమ్.గోవర్ధన్ తెలిపారు. స్థానిక ఎమ్మార్వో పల్లి సర్కిల్లోని అశ్వమేధ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ నుండి 12 మంది విద్యార్థులు 5 మంది ఐఐటి ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలో కే సంధ్య 1385వ ర్యాంకు, పి.భావన 1950వ ర్యాంకు, జి. హాసిని 2322వ ర్యాంకు, ఆర్. ఉషశ్రీ 7627వ ర్యాంకు, డి. అఖిల్ 6447వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, ఏజీఎం మోహన్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# స్వర్ణాంధ్ర సాధనే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :**



స్వర్ణాంధ్ర సాధన ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.., చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రగతికి చేయూతనందిస్తున్నారని వారు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు అందిస్తున్న ప్రోత్సాహంతో మేము కూడా నిరుపేదలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గం, యాదమర్రి మండలం, 14 కండ్రిగలో సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి కెళ్ళి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అదే సమయంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కొన్ని సమస్యలను అధికారుల సమన్వయంతో అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రతి నెల ఒకటవ తారీఖునే అవ్వా తాతలకు పింఛలను అందిస్తూ, వారికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందన్నారు. ఏ ప్రభుత్వం చేయలేనని మంచి పనులను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఓటమి ప్రభుత్వం చేసి చూపుతోందని చెప్పారు. ప్రజా సేవే పరమావధిగా భావించి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. అంతకుముందు 14 కండ్రిగలో నిర్మాణం మధ్యలోనే ఆగిన షాదిమహల్ ను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..షాదిమహల్ ను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించి, సకాలంలో పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆ ప్రాంత ముస్లిం సోదరులకు భరోసా ఇచ్చారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ పార్థసారధి,ఎంపీడీవో వీరేంద్ర, ఏపీవో సంధ్యా రాణీ, ఏపీఎం ఈశ్వరి, టీడీపీ మండలాధ్యక్షుడ మురార్జి యాదవ్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, పీఏసీఎస్ ఛైర్పర్సన్ చిత్రా నాయుడు, నాయకులు హేమ గిరి,వల్లేరు అమర్నాథ్ నాయుడు, రాజా మాణిక్యం, అవినేని మాధవ నాయుడు, సతీష్ నాయుడు, మునీర్, గుణశేఖర్, ధరణి ప్రకాష్, నాగరాజు, బుల్లెట్ సతీష్, గోపి గౌడ్, మహబూబ్ బాషా, వేణు నాయుడు, తదితరులు పాల్గొన్నారు. మాధవరంలో బోర్ వెల్ ను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్పూతలపట్టు నియోజకవర్గం, యాదమర్రి మండలం, మాధవరంలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన బోర్ వెల్ ను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బోర్ వెల్ నుంచి ఉబికి వస్తున్న త్రాగు నీరును చూసి స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎంపీ, ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు మాధవరం ప్రజలు. మౌలిక సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ప్రజా సంక్షేమమే తన లక్ష్యంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు తెలియజేశారు.

# నగరపాలక సంస్థకు 28 వినతులు

- ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :**



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 18 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా పిఎస్ 4 వెనుక వీధిలో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కొంకచెన్నయ్య గుంటలో నీటి కనెక్షన్లు ఇచ్చి, రోడ్లు వేయాలని, గోదా దేవి 80 అడుగుల మార్గంలో 9సెంట్లు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న అనధికారిక షాపులు తొలగించాలని, కొరమేను గుంటలో మట్టి రోడ్డు గుంతలమయం అయినది బాగుచేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, చిన్న బజార్ వీధిలో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్టు తొలగించాలని, పోస్టల్ కాలనీ లో ప్రజల అవసరార్థం బోర్ వేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనిలో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరి కృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

- రైతాంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- రైతు సంఘం, సిపిఐ నాయకుల డిమాండ్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :**




మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలురైతులకు ఎరువులు, విత్తనాలను 90 శాతం సబ్సిడీపై అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.మురళి,సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి పంటకు సరైన ధరలు లేక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాల్లో అత్యధికంగా రైతులు మామిడి పై ఆధారపడి బతుకుతున్నారని, మామిడి కి గిట్టుబాటు ధర లేక మూడు సంవత్సరాలుగా మామిడి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాలవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకనేరేతనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్ లు ప్రారంభమవుతున్న ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీలో అందించడంలో వైఫల్యం చెందుతున్నారని దుయ్యబట్టారు. రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఆర్థిక భారం తగ్గించేలా ఎరువులు, విత్తనాలను 90 శాతం ప్రభుత్వమే సబ్సిడీతో అందించాలని కోరారు. అలాగే కౌలురైతులను గుర్తించి వారికి కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి సమర్పించారు. ధర్నాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు మునిరత్నం, మామిడి రైతుల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, గోవిందస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, రాధాకృష్ణ, నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నాయకులు పద్మనాభ రెడ్డి, ఎన్ డి రవి, శివ, మహేష్, శ్రీనివాస్ రైతులు, కౌలురైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి–రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే

- తిరుపతి 6వ నెంబర్ ప్లాట్ఫారంపై జెండా ఊపి సాగనంపిన ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, డీసీఎం మోహన్ కృష్ణ.

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :**



రక్సౌల్ ఎక్స్ప్రెస్ రైలు తిరుపతి నుంచి బయలుదేరి రేణిగుంట, కడప, గుంతకల్, రాయచూర్, వికారాబాద్ మార్గాల ద్వారా ప్రయాణించి సాయంత్రానికి సికింద్రాబాద్ చేరుకుంటుంది. అనంతరం చర్లపల్లి, కాజీపేట, మంచిర్యాల, బిలాస్‌పూర్, రాంచీ, చిత్తరంజన్ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు ప్రయాణించి రక్సౌల్ జంక్షన్ చేరుకుంటుంది.ఈ వివరాలను మండల వాణిజ్య అధికారి, గుంతకల్ మరియు స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ వెల్లడించారు.

# జీతాలు పెంచే వరకు ఆందోళన కొనసాగిస్తాం



**ముత్తుకూరు జూన్ 1. (మనసులో మాట):**

తమకు జీతాలు పెంచే వరకు విధులకు వెళ్లే ప్రసక్తే లేదని పెంచిన తర్వాతే తాము విధులకు హాజరవుతామంటూ నేలటూరు వద్ద ఉన్న థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ కార్మికులు చేస్తున్న ఆందోళన 12 వ రోజుకు చేరుకుంది.మండలంలోని నేలటూరు సమీపంలో ఉన్న ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ వద్ద తమకు జీతాలు పెంచాలంటూ కార్మికులు చేస్తున్న ఆందోళన 12 రోజులకు చేరుకుంది. కాంట్రాక్టర్లు తమకు 11 వేల రూపాయలు జీతం ఇస్తున్నారని అయితే ఇది చాలదని తాము పలుమార్లు కాంట్రాక్టర్లకు థర్మం విద్యుత్ ప్రాజెక్టు యాజమాన్యంల దృష్టికి తీసుకుపోవడం కూడా జరిగిందన్నరు. అయితే ప్రతిసారి పెంచుతామంటూ నీళ్ల తరబడి జాప్యం చేస్తున్నారని అయితే తమ సమస్యలు పరిష్కరించలేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు అనుగుణంగా తమ జీతాలు కూడా పెంచాలని కోరిన ప్రయోజనం లేకపోవడంతో తాము తప్పనిసరి పరిస్థితుల్లో విధులు బహిష్కరించి ఆందోళన చేయాల్సి పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ధరలు పట్టుకుని జీవించాలంటే తప్పనిసరిగా కనీసం 15 నుండి 20వేల రూపాయలు ఇస్తే గాని తమ కుటుంబాలు జీవనం సాగించలేవని వారు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగివచ్చి తమకు కాంట్రాక్టర్ల ద్వారా ఇస్తున్నారు జీతాలను నేరుగా ప్రాజెక్టు యాజమాన్యమే తమకు అకౌంట్లో వేయాలని కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైనాపురం, నేలటూరు, తీపిగూడూరు మండలంలోని అనంతవరం, మండపం చుట్టుపక్కల గ్రామాల కార్మికుల పాల్గొన్నారు.

# తిరుపతిలో అకడమిక్ ఓవర్సీస్ బ్రాంచ్ ప్రారంభం



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1 :**

తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అకాడమీక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాంచ్ ను ఎంఎల్ఏ అరణి శ్రీనివాసులు, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ సోమవారం ప్రారంభించారు. స్థానిక హరే రామ హరే కృష్ణ రోడ్డులోని మాధురి రెమెడీ హాస్పటల్ పక్కన ఏర్పాటుచేసిన నూతన బ్రాంచ్ వద్ద వారు విలేకర్లతో మాట్లాడుతూ విదేశీ విద్య కలలను విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విదేశీ విద్య అనేది కేవలం ఉన్నత విద్య మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి అవకాశాలకు ద్వారం కూడా. అలాంటి అవకాశాలను విద్యార్థులకు చేరువ చేయడానికి అకాడమిక్ సర్వీసెస్ చేస్తాన్న సేవలు అభినందనీయమన్నారు. విద్యాకేంద్రం గా ఎదుగుతున్న తిరుపతిలో ఇలాంటి సంస్థ బ్రాంచ్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఇప్పటికే హైదరాబాదు సికింద్రాబాద్ వంటి మహా నగరాలకే పరిమితమైన ఈ సంస్థ తిరుపతిలో కూడా నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేసిందని, విదేశీ విద్య కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు అన్నే సుదీర్, లక్ష్మీ తులసి మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అందుకు అవసరమైన వీసాలు పాస్పోర్టు యూనివర్సిటీ సీట్లు అందించడమే కాకుండా, తమ సంస్థ ఆధ్వర్యంలో ఆయా ప్రదేశాలలో వారికి ఒక పరిచయిస్తున్ని కూడా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. విద్యార్థులకు విదేశీ విధులు అందించేందుకు తమ సంస్థ అన్ని విధాన సహకరిస్తుందని దీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హేమంత్, బాలిశెట్టి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి



**పలమనేరు జూన్ 1( మనసులో-మాట) :** గంగవరం మండలంలోని పత్తికొండ అటవీ ప్రాంతంలో ఉన్న జింక వ్యవసాయ పొలాల వద్ద మేత మేస్తుండగా దానిని చూసి కుక్కలు జింకను తరిమి వేయడంతో ఆ జింక అటు ఇటు తిరుగుతూ పలమనేరు పట్టణ సమీపంలోని బోమి దొడ్డి వద్ద ఉన్న నీలకుంట గ్రామ సమీపంలో కుక్కలు జింకపై దాడి చేయడంతో జింక మృతి చెందినది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు దానిని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి పోస్టుమార్టం చేసి దహనం చేయనున్నట్లు ఎఫ్ ఆర్ వో చంప్లా నాయక్ తెలిపారు.

# నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి



- **-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**అన్నమయ్య బ్యూరో మనసులో మాట జూన్ 1:**

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలని మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి లోకి అర్జీలు వెళ్లకుండా నిర్దేశిత గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

పుంగనూరు పట్టణానికి చెందిన పివిన్ సుదర్శన్... తనకు చెవుడు వచ్చినందున ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకున్నానని, డాక్టర్లు పరిశీలించి చెవుడు సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని, చెవిటి మిషన్ మంజూరుచేయాల్సిందిగా కలెక్టర్కు విన్నవించుకున్నారు. చౌడేపల్లి మండలం, దిగువ పల్లి గ్రామం, బోయకొండ సమీపం యానాది కాలనీలో నివసించే ఎన్ మల్లికార్జున... ధ్రువీకరణ పత్రంలో కులం తప్పుగా నమోదయిందని, పరిశీలించి కుల సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు. మదనపల్లి పట్టణం అమ్మ చెరువు మిట్ట లాయర్ ఏసి గోడౌన్ వద్ద నివసించే బి.మల్లికార్జున, ఇటీవల తన భార్య చనిపోగా తాను ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఏ ఆధారం లేదని, గతంలో తనకు వస్తూ ఉన్న పెన్షన్ను ఆపివేశారని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనను పెన్షన్ను పునరుద్ధరించి ఆదుకోవాలని కలెక్టరుకు దరఖాస్తును సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 280 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- **ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**



ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి' కార్యక్రమానికి 57 వినతులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు వినియోగదారులు విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిన 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఏపీఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ & హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, కే. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు సురేంద్ర రావు, చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, లత, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో బైరాగిపట్టెడ పిహెచ్సీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 1 :**



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి బైరాగిపట్టెడ అర్బన్ పిహెచ్సీలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై డాక్టర్లు చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ మరియు పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ అంజు డి ఆదె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజారెడ్డి, కృష్ణా యాదవ్, యశ్వంత్, రవి, నళిని బాలాజీ, బైరాగి పట్టెడ అర్బన్ పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రేష్ఠ, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు కిరణ్మయి, కృష్ణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చపు పాలెం లో అంగన్వాడి పిలుస్తోంది

**ముత్తుకూరు జూన్ 1.(మనసులో మాట):**

మండలంలోని పంటపాలెం సెక్టర్ పరిధిలోని ఈపూర్ పట్టపుపాలెం అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ పరిధిలో అంగన్వాడి పిలుస్తాది కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ పంటపాలెం సెక్టార్ సూపర్వైజర్ సుబ్బమ్మ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించడం వల్ల ఆటపాటలతో కూడిన విద్యను నేర్పించడమే కాకుండా, గుడ్డు పాలు వంటికి పౌష్టికాహారాన్ని కూడా వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే చెప్తా మేధా శక్తి పెరిగే విధంగా నేర్పించడం జరుగుతుంది ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు సువర్ణ, సుజన, లావణ్య, నాగమణి, ప్రభావతి, సుధా మాధవి, మల్లీశ్వరి, చంద్రమ్మ, పోలమ్మ, మంజుల, ప్రసూన, జ్ఞాన ప్రసూన, సులోచనమ్మ, లక్ష్మమ్మ, మనోజ,



కోటమ్మ, సుమతి, కృష్ణమ్మ, రూతు మేరీ నిర్మల, అంగన్వాడి హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# డ్రగ్స్ పై దండయాత్ర–2.0" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక డ్రగ్ అవగాహన మరియు పరీక్షా కార్యక్రమం

- పరీక్ష చేద్దాం – మత్తును వదిలిద్దాం" నినాదంతో గంజాయి గుర్తింపు పరీక్షలు
- మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం కోరిన పోలీసులు.




**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**

ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, సూచనలతో, అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీ ఆర్ల శ్రీనివాసరావు నేతృత్వంలో, రేణిగుంట సబ్‌డివిజన్ పోలీసు అధికారి శ్రీ వై. శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న "డ్రగ్స్ పై దండయాత్ర-2.0" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామ సమీపంలోని పుష్పిత్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ప్రత్యేక డ్రగ్ అవగాహన మరియు డ్రగ్ డిటెక్షన్ కార్యక్రమం నిర్వహించబడింది. "పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రగ్ డిటెక్షన్ బస్సు మరియు గంజాయి వినియోగాన్ని గుర్తించే ఆధునిక పరీక్షా కిట్ల సహాయంతో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మేర్లపాక గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 300 మందికి గంజాయి గుర్తింపు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, రవాణా మరియు విక్రయాలపై తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, నిర్మూలన దిశగా కఠిన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే 1972 (టోల్ ఫ్రీ )కి లేదా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డ్రగ్ పరీక్షల్లో మొదటిసారి పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు తగిన కౌన్సిలింగ్ అందించి, అవసరమైతే పునరావాస కేంద్రాలకు (రిహాబిలిటేషన్ సెంటర్లకు) తరలించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే వ్యక్తి రెండోసారి కూడా పరీక్షల్లో పాజిటివ్‌గా తేలితే, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీ వై. శ్రీనివాసరావు, ఏర్పేడు ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీకాంతరెడ్డి, ఏర్పేడు ఎస్‌ఐ శ్రీ రవిప్రకాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పుష్పిత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సహకారంతో సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ పి. రామకృష్ణాచారి మరియు సంస్థ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# సముద్ర తీరాన శరవేగంగా బకింగ్ హామ్ కెనాల్ పూడికతీత పనులు

- ఇప్పటివరకు ఆరు కిలోమీటర్ల ఆరు మీటర్ల మేర పూర్తయిన పనులు...
- మరో 500 మీటర్లు మాత్రమే బాకీ
- ఎమ్మెల్యే ఆదేశాలతో త్వరిత గతిన చేయాలంటున్న నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి



ఇందుకూరుపేట మైపాడు సముద్ర తీరాన ఉన్న బకింగ్ హామ్ కెనాల్ పూడికను తీసే పనులు శరవేగంగా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల

**ఇందుకూరుపేట, జూన్-1,(మనసులో మాట):**

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీర ప్రాంతంలో బకింగ్ హామ్ కెనాల్ పూడికతీత పనులు అత్యంత వేగంగా ముందడుగు వేస్తున్నాయి. గత ఆగస్టు 22వ తేదీన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదగా, పి ఫోర్ నిధులతో ఈ ప్రతిష్టాత్మక పనులకు శంకుస్థాపన జరిగిన సంగతి తెలిసిందే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రారంభమైన ఈ పనుల్లో ఇప్పటివరకు ఆరు కిలోమీటర్ల 6km మేర కెనాల్ పూడిక తీత పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. స్థానిక రైతులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహించినారు. ప్రస్తుతం మరో 500 మీటర్లు మాత్రమే పూడికతీత పనులను మిగిలి ఉండడంతో కెనాల్ పునరుద్ధీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి మరియు కోడూరు కమలాకర్ రెడ్డి నిరంతరం క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తున్నారు వారి సూచనలో సలహాలతో ఎక్కడ ఇటువంటి ఆటంకాలు లేకుండా ఈ పనులు అత్యంత శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఛానల్ పూడిక తీత పనులు పూర్తిగా పూర్తయితే ప్రజలకు రైతులకు ఎంతో మేలు చేకూర్తుందని పనులను ఇంత వేగంగా ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కూటమి ప్రభుత్వానికి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# చలో కలెక్టరేట్ కార్యక్రమంలో పాల్గొన్న పేట వైసీపీ నేతలు



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1:**

కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ రిక్రూట్మెంట్ లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన "చలో జిల్లా కలెక్టరేట్" కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పాలేటి నాగార్జున ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో యువజన నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నాగిరెడ్డి లక్ష్మీ ప్రసన్నకుమార్ రెడ్డి,దొరవారిసత్రం వైసీపీ మండల అధ్యక్షుడు అల్లూరు రాహుల్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ సాయి జగన్నాటి,నాయుడుపేట టౌన్ యువజన నాయకులు కాలగంధ సునీల్, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు రాకేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి మండల ఎస్సీ సెల్ నాయకులు కొప్పాల చందు,యువజన నాయకులు మనోజ్,రాకేష్,మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పింఛన్ల పంపిణీ





**ముత్తుకూరు జూన్ 1. (మనసులో మాట):**

మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆయా గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులు సోమవారం పపిడి చేశారు. బ్రహ్మ దేవం పంచాయతీలోని లింగాయపాలెంలో బ్రహ్మ దేవం సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు పంపిణీ చేశారు. అలాగే గిరిజన కాలనీలో టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ మైనారిటీ నాయకులు అలీ ముత్తు, గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు బొద్దేపల్లిఅంకయ్య, బద్రిలు పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే పెడతా పోలూరు పంచాయతీలు స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, టిడిపి మండల మైనారిటీ అధ్యక్షులు కరిముల్లా లు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే పలు గ్రామాలు పలువు టిడిపి నాయకులు పింఛన్లను పంపిణీ చేశారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**4 విభిన్న ప్రతిభావంతులకు బ్యాక్లాగ్ ఉద్యోగాలకు నియామక పత్రాలు.**
**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు స్టాఫ్ రిపోర్టర్ (మనసులో మాట) జూన్ 01:**

విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని PGRS సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రజల నుంచి వినతల స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంవిబిన్న ప్రతిభావంతుల, హిజ్రా మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ చిత్తూరు శాఖ ఆధ్వర్యంలో విబిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలకు ఎంపిక అయిన 4 అభ్యర్థులుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు ఉమ్మడి చిత్తూరు జిల్లా బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు దిగువ పేర్కొన్న అభ్యర్థులను ఎంపిక చేయడమైనది.

అంధుల విభాగము:

1) పి.చిట్టిబాబు, ఆఫీస్ సబార్డినేట్, DM&HO, Chittoor.

2) బి.శివాజీ,ఆఫీస్ సబార్డినేట్, CEO, ZPP, Chittoor.

శారీరక వైకల్య విభాగము:

1) యస్.జాఫర్ షరీఫ్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, CEO, ZPP, Chittoor

బదిరుల విభాగము

1) యం.పవిత్ర ANM (Female), DM&HO, Chittoor.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, విభిన్న ప్రతిభావంతుల ఏడి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

---

# రాజంపేట పట్టణం 22వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) జూన్ 1:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా రాజంపేట పట్టణం 22వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సాయినగర్ సచివాలయ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రవల్లిక, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొని పెన్షన్ పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి ఇంటి వద్దకే చేరేలా చర్యలు చేపడుతోందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
**రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి మనసులో మాట జూన్ 1:**

అభివృద్ధిసంక్షేమం రెండు కళ్ళు లాగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా పట్టణ,గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు భరోసా కల్పిస్తున్నారని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.సోమవారం అయన శిబ్యాల గ్రామ కస్పాలో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వంలో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పోలవరం ప్రాజెక్టును పరుగులు తీస్తూ,రాష్ట్ర రాజధాని అమరావతిని అత్యద్భుతంగా నిర్మిస్తూ అభివృద్ధిసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పలు రకాల కంపెనీలను తీసుకొచ్చి లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు.ఇప్పటికే జలధార పథకం ద్వారా ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా మంత్రి మండిపల్లి చూస్తున్నారని చెప్పారు.అలాగే వేల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యం పొందిన ఎంతోమంది పేదలకు సీఎం సహాయ నిధి పథకం కింద కోట్లాది రూపాయలు అందించి పేదలను ఆదుకుంటున్నారని కొనియాడారు.అంతేగాక రాబోవు రోజుల్లో రాయచోటి నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,కొత్తపేట ప్రజలు పాల్గొన్నారు.

---

# ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జనాభా గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**తాళం వేసిన గృహాలు, ఖాళీగా ఉన్న గృహాలు మరోసారి పునఃపరిశీలన చేయాలి**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు, (మనసులో మాట ప్రతినిధి)జూన్ 01 :-**

ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జిల్లాలో జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జనాభా గణన పూర్తిచేసిన గృహాలకు డోర్ నెంబర్లు, నమోదు చేసిన వివరాలు, ఆన్లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు. ఖాళీగా ఉన్న మరియు తాళం వేసిన గృహాలను ప్రత్యేకంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. గృహాలను తనిఖీ చేసి, డోర్ నెంబర్లు మరియు యాప్‌లో నమోదైన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆయా మండలాలలో ఎన్ని ఖాళీ గృహాలు, తాళం వేసిన గృహాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తాసిల్దార్లను మరియు ఎంపిడిఓ లను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మండలాల్లో నమోదైన ఖాళీ మరియు తాళం వేసిన గృహాలపై మరోసారి పునఃపరిశీలన నిర్వహించి, అవసరమైతే సమాచారాన్ని తిరిగి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజులలోపు పూర్తి స్థాయిలో సవరణలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఇళ్లు లేదా సంస్థలు జనాభా గణనలో పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పలు అంశాలలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. 2011 జనాభాతో పోలిస్తే ప్రస్తుతం ఎక్కువ వ్యత్యాసం వస్తే తహసీల్దార్లు వెంటనే ఆయా ప్రాంతాల్లో పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు ప్రస్తుతం గృహగణనలో స్థానికంగా ఉన్న వారి వివరాలు ఉద్యోగం, ఉపాధి, వ్యాపారాలు, ఆరోగ్యం ఇతర అవసరాల కోసం వలసలు, ఊళ్లకు వెళ్లిన వారి వివరాలు వ్యత్యాసాలు రాకుండా పారదర్శకంగా నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని ఆదేశించారు. జూన్ నెల 7 నుంచి రెండు వారాల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి: కలెక్టర్

- పీజిఆర్ఎస్ కు 191 అర్జీలు..
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి (మనసులో మాట) జూన్,1:**



పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను వేగంగా, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా..నిర్ణీత గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ అమలులో భాగంగా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ A. రాజేంద్రన్ , కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలను వేగంగా అందించాలన్నారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంతో ప్రతి అర్జీని తప్పనిసరిగా గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈరోజు నిర్వహించిన PGRS కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 191 వినతలు స్వీకరించారు రెవెన్యూ మరియు సర్వే శాఖ 150, పంచాయతీ రాజ్ 03, పోలీస్ 6, డి ఆర్ డి ఏ 21, సివిల్ సప్లయర్ 03, ఏపీ ఎస్ పీ డి సీ యల్ 02, వాటర్ రిసోర్స్ 03, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 01, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 02, నేషనల్ హైవే 01, జిల్లా సైనిక్ వెల్ఫేర్ 01, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు , ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హకీకా (కేశఖండన) కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి



**కలకడ జూన్ 01 మనసులో మాట :**

పీలేరు నియోజకవర్గంలోని మండలం కలకడలో ఇబ్రహీం సాహెబ్ ఆత్మీయ ఆహ్వానం మేరకు వారి మనవళ్ల హకీకా (కేశఖండన) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా, ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మదనపల్లి వైఎస్సార్సీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ ముస్లిం మైనారిటీ వింగ్ ప్రెసిడెంట్ మస్తాన్, కలకడ యువ నాయకులు ముబారక్, షేక్, మహమ్మద్ నూరు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పొగాకు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరం




- డాక్టర్ స్నేహ ప్రత్యూష,డాక్టర్ శాంతకుమార్
- పులివెందుల

**(మనసులోమాట) జూన్ 01:**

పొగాకు పదార్థాల వినియోగం అనేక ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుందని ,ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని నగరిగుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష,డాక్టర్ శాంతకుమార్ సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత ప్రభుత్వ పొగాకు నివారణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని డాక్టర్ స్నేహ ప్రత్యూష,డాక్టర్ శాంత కుమార్,పొగాకు నివారణ విభాగం కౌన్సిలర్ సుమలత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు ,శ్వాసకోశ వ్యాధులు,నోటి క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు.యువత పొగాకు ఉత్పత్తుల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.పొగాకు మానేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పొగాకు నివారణ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ర్యాలీలో పాల్గొన్న అధికారులు,సిబ్బంది ప్రజలకు పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ లో పొగాకుకు దూరం ఆరోగ్యానికి చేరువం పొగాకు మానేద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, నోటి క్యాన్సర్కు కారణం పొగాకు పొగాకు వద్దు - ఆరోగ్యమే ముద్దు, పొగాకు అలవాటు ప్రాణాలకు ముప్పు, ఆరోగ్యకర జీవితం కోసం పొగాకుకు గుడ్‌బై చెప్పండి

యువత భవిష్యత్తు కోసం పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం అనే నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో ఐసీటీసీ, ఎస్టీఐ,టీబీ కౌన్సిలర్లు, వెంకటసుబ్బయ్య,బాదల్ వలి, భాగ్యలక్ష్మి,సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్,సిద్దయ్య,ఏఎన్ఎం సూపర్‌వైజర్ కృష్ణవేణి, సీడీఎస్ మేనేజర్ వల్లి, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఇ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహిద్దాం



- -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1**

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ మరియు ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇసైకిళ్ల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవితో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇసైకిల్ అవగాహన కార్యక్రమం ద్వారా పెరుగుతున్న వాహనాల వినియోగంతో వాయు కాలుష్యం అధికమవుతోందని, ఇసైకిళ్ల వినియోగం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఇంధన వ్యయాన్ని కూడా ఆదా చేయవచ్చని తెలిపారు. పర్యావరణ హిత రవాణా వ్యవస్థలను ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజాప్రతినిధులు ఇసైకిళ్ల వినియోగానికి ముందుకు రావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే కార్యక్రమాలను పంచాయతీ రాజ్ శాఖ నిరంతరం చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ఇసైకిళ్ల వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. ఇ సైకిల్ ను వినియోగిస్తున్న పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారక ముందే గుమ్మం ముందు పెన్షన్..



- **నగిరిపల్లిలో లబ్ధిదారులకు అండగా ఎమ్మెల్యే కిషోర్.**

**పీలేరు మనసులో మాట జూన్ 1**

కలికిరి మండలం నగిరిపల్లిలో జూన్ 1న జరిగిన "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. ఉదయం ఆరు గంటలకే నగిరిపల్లికి చేరుకున్న ఎమ్మెల్యే, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ సొమ్మును వారి చేతికే అందించారు. "ఇది ప్రభుత్వం ఇస్తున్న భరోసా. మీ కష్టాల్లో మేము తోడుగా ఉంటాం. ఏ అవసరం వచ్చినా నేరుగా నన్ను కలవండని లబ్ధిదారులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.4 వేలకు పెంచి, ఒకటో తారీఖునే ఇంటి వద్దకు అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో పెన్షన్ కోసం పడిగాపులు కాయాల్సి వచ్చేది. కానీ మన ప్రభుత్వంలో తెల్లవారక ముందే మీ గుమ్మం ముందు పెన్షన్ ఉంటుంది. ఇదే కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనమని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పథకాన్ని సంబంధిత సచివాలయ సిబ్బంది సాయంత్రం లోపు 100% పూర్తి చేయాలని సూచించారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, వితంతువులు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసు నూరి చంద్రశేఖర్, కలికిరి మండల అధ్యక్షులు షాబుద్దీన్, మండల ఎంపీడీవో భానుమూర్తి, మండల మైనార్టీ అధ్యక్షులు మహల్ మున్వర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, కొటాల చల్లయ్య, రెడ్డయ్య మల్ రెడ్డి, వాటర్ షెడ్ రవి, వెంకటపతి, రమణ కొండ్రు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, నల్లారి అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కరపాక రాజ్ కుమార్ రిటైర్మెంట్ వేడుకలు

**సూళ్లూరుపేట (మనసులో మాట) జూన్ 1**



అక్కరపాక రాజ్ కుమార్ ఎ డి ఎ రిటైర్మెంట్ వేడుకలు నెల్లూరు లో ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట మండలం కొన్నంబట్టు గ్రామ నివాసి అయిన ఆయన వ్యవసాయ రంగంలో ఎంఎస్సీ చేసి. ఎంఎఓ గా, ఏడిఏగా, 34 సంవత్సరాలు వ్యవసాయ శాఖలో పనిచేసి మే నెల 31వ తేదీన పదవీ విరమణ పొందినారు.

చివరగా జిల్లా వనరుల కేంద్రం నెల్లూరులో పదవీ విరమణ పొందారు. ఆయనను అధికారులు, నాయకులు, ఉమ్మడి జిల్లా రైతులు ఘనంగా సన్మానించారు. ఆయన ఉద్యోగ కాలంలో ఎక్కువ కాలం సూళ్లూరుపేట మండలంలోనె పనిచేశారు దాదాపు 25 సంవత్సరాలు సూళ్లూరుపేట మరియు చుట్టుపక్కల మండలాల్లో పనిచేసి అటు ఏవో గాను, ఏడిఏ గా రైతులకు విశిష్ట సేవలు అందించారు. ఇక్కడ పనిచేసిన కాలంలో అటు రైతులతోనూ ఇటు పరిపాలకులతోను మంచి సంబంధం ఏర్పాటు చేసుకొని ఆయన రైతులకు నిస్వార్ధమైన సేవ చేశారు. ఆయన సేవకు ప్రభుత్వం అనేక పురస్కారాలు అందించడం జరిగింది. ఇదే కాకుండా వ్యవసాయ శాఖలో ఇప్పటివరకు ఎవరు పొందని జాతీయ పురస్కారం కూడా 2023 వ సంవత్సరంలో ఆయన పొందడం జరిగినది. సూళ్లూరుపేట మండలంలో ఎక్కువ కాలం పనిచేసి రైతులకు అనేక సేవలందించారు. రాయితీలలో వ్యవసాయ పనిముట్లు ఇతరకాల వ్యవసాయ రాయితీలు రైతులకు అందించారు. 201718 సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు సులూరుపేట డివిజన్లో సూళ్లూరుపేట , దొరవారి సత్రం,తడ మండలాల దాదాపు 5,000 మంది రైతులు పంటలు దెబ్బతిన్న రైతులకు పంటల భీమా ద్వారా 17 కోట్ల రూపాయలు అందించారు. నెల్లూరు జిల్లాకు 23 కోట్లు పంటల బీమా మంజూరు అయితే ఒక్క సూళ్లూరుపేట సబ్ డివిజన్లో ఉన్నమూడు మండలాల రైతులకు 17 కోట్ల రూపాయలు అందేటట్లు చేశారు. అంతే కాకుండా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతాంగం సాగు చేయుటకు సరైన వరి రకం లేకపోవడం వలన ఇబ్బందులు పడిన సమయంలో తను రూపొందించిన హరిత పంటలు అనే ఛానల్ ద్వారా వెలగల పొన్నూరు గ్రామ రైతు సిరసనంపేట మధు రెడ్డి పండించిన కె ఎన్ ఎం 1638 వరి రకాన్ని రైతులందరూ పరిచయం చేసి రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేశారు, ప్రస్తుతం ఈ రకం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 70 శాతం పైన రైతులు సాగు చేస్తున్నారు, లాభాలు పొందుతున్నారు ఇదే కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ టెక్నాలజీ, నానో ఎరువులు, డ్రం సీడ్ పద్ధతిలో వరి నాట్లు వేయుట, వరి నాటే యంత్రాల ద్వారా నాట్లు వేయించడం ద్వారా రైతాంగంలో ఒక నూతనమైన వరవడిని సృష్టించి రైతాంగానికి పరిచయం చేశారు . దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జాతీయ పురస్కారం 2023లో ఆయనకు ఇవ్వడం జరిగినది. దేశాన్ని ఏలే ప్రధానమంత్రి నుండి ప్రాణం పోసే డాక్టర్ వరకు రైతు పండించిన ధాన్యాన్ని ఆహారంగా తీసుకుంటారు అలాంటి రైతుకు సేవ చేసే భాగ్యం దొరికినందుకు ఆయన చాలా సంతృప్తి చెందానని తెలియజేశారు.

# అలరారించిన నాట్య ప్రదర్శన



**ధర్మవరం జూన్ 01 (మనసులో మాట)**

పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ, హర్షశ్రీ,రామలాలిత్య నిర్వహించిన వేసవి నాట్య శిక్షణా శిబిరము ముగింపు సంబరాలు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.50 మంది శిష్యబృందం చేత "శివ,రామ,కృష్ణ,గోవిందం,"అను నృత్య రూపకం,కుంభజ్యోతి నాట్యం,తరంగం నాట్యం కనువిందు చేశాయి.ముఖ్య అతిథులుగా పోలా ప్రభాకర్ , పోలా,శ్రీనివాస్,పెద్దపోగు ఆనంద్, మొదలైన వారు పాల్గొని పిల్లలకు జ్ఞాపకాలు ,మెడల్స్ అందచేశారు.ఈ సారి ప్రత్యేకంగా అమెరికా నుండి విచ్చేసి పిల్లలకు నాట్య శిక్షణ ఇచ్చిన బాబు బాలాజీ పెద్ద కుమార్తె హర్షశ్రీ నీ సీనియర్ విద్యార్థుల తల్లితండ్రులు ఘనంగా సన్మానించారు.

# కర్నూల్ రేంజ్‌లో 12 మంది ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతులు



**కడప జూన్ 1 (మనసులో మాట):**

కర్నూల్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న 12 మంది ఎస్ఐలకు సర్కిల్ ఇన్స్పెక్టర్లుగా (సీఐలు) పదోన్నతులు లభించాయి. పదోన్నతులు పొందిన అధికారులు అనంతపురంలోని డీఐజీ కార్యాలయంలో హాజరై రిపోర్ట్ చేసుకున్నారు. అనంతరం వారిని ఆయా జిల్లాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐలుగా పదోన్నతి పొందిన వారిలో నరేష్, వెంకటేష్, షేక్షావలి, ధనుంజయ, శ్రీనివాసులు, జీవన్ రెడ్డి, అరుణ్ రెడ్డి తదితరులు ఉన్నారు. పదోన్నతులు పొందిన అధికారులకు సహచరులు, ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు. రేంజ్ పరిధిలో పోలీసు శాఖలో సేవలందిస్తున్న అధికారులకు ఈ పదోన్నతులు ప్రోత్సాహకరంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

మనసులో మాట

# శ్రీ సిటీలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహణ



- మీ భద్రత మా బాధ్యత" నినాదంతో మహిళలకు ప్రత్యేక అవగాహన.
- శక్తి యాప్, డయల్- 112, 1930, 181 సేవలపై వివరాలు.
- సైబర్ నేరాలు, మహిళల హక్కులు, బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై చైతన్యం.
- మహిళల భద్రత, సాధికారత మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు.

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 1**

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, ఈరోజు శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని "టీఐఎల్ ఇండియా హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ, శ్రీసిటీ, చెరివి గ్రామం, సత్యవేడు మండలంలో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. మహిళల రక్షణ, భద్రత మరియు సాధికారతను లక్ష్యంగా చేసుకుని "మీ భద్రత మా బాధ్యత" అనే సందేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సిటీ డీస్పీ శ్రీ బి.వి. శ్రీనివాసులు, శ్రీ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎం. ప్రియాంక హాజరై, కంపెనీ యాజమాన్యం సహకారంతో మహిళా ఉద్యోగులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీ బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, శక్తి యాప్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి రక్షణ, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, మహిళల హక్కులు, రోడ్డు భద్రత మరియు కుటుంబంలో తల్లిదండ్రుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.మహిళలు తమకు ఎటువంటి వేధింపులు, అన్యాయాలు లేదా అసౌకర్య పరిస్థితులు ఎదురైన వెంటనే పోలీసులను లేదా సంబంధిత సంస్థ యాజమాన్యాన్ని సంప్రదించాలని సూచించారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళా సాధికారత సమాజ అభ్యున్నతికి పునాది అని పేర్కొన్నారు. అనంతరం శ్రీ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎం. ప్రియాంక గారు మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలు, వ్యక్తిగత భద్రత, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే మహిళలు మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవడం, స్వీయ రక్షణపై అవగాహన కలిగి ఉండడం, హింస లేదా వేధింపుల విషయంలో మౌనంగా ఉండకుండా ధైర్యంగా స్వరం వినిపించడం, కుటుంబంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు డ్రగ్స్ మరియు గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణ, శక్తి యాప్, డయల్ 112, సైబర్ హెల్ప్లైన్ 1930, మహిళా హెల్ప్లైన్ 181 సేవల వినియోగంపై కూడా సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఐఎల్ ఇండియా హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం, మహిళా ఉద్యోగులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత యోగ సమ్మర్ క్యాంపు



**ధర్మవరం జూన్ 01 (మనసులో మాట)**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, ధర్మవరం యోగా అసోసియేషన్, సాంస్కృతిక మండలి వారి సహకారంతో మే ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత యోగ సమ్మర్ క్యాంపులను సాంస్కృతిక మండలి యందు, యశోద కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ నందు, శివానగర్ నందు దాదాపు 200 మంది విద్యార్థులు తాము నేర్చుకున్న యోగాసనాలను ప్రదర్శించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, కార్యదర్శి సోలి గాళ్ళ వెంకటేశులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం ప్రభుత్వం పంపిణీ చేసిన యోగా కిట్స్, సర్టిఫికెట్లు ముఖ్యఅతిథులు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, యోగా మాస్టర్లు ఈశ్వరయ్య, సాయిప్రసాద్, రామన్న, యోగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించేందుకు చర్యలు



**గూడూరు ( మనసులో మాట ) జూన్ 01:**

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు . చిల్లకూరు మండల పరిధిలోని మేకనూరు గ్రామం ల్లో వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లను ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు . మేకనూరు గ్రామంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ వృద్ధులకు పెన్షన్లు అందజేసిన అనంతరం సుమారు 88 లక్షల రూపాయల వ్యయంతో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వృద్ధులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటవ తేదీన వారికి పెన్షన్ స్వయంగా అందజేయడం జరుగుతుందని వివరించారు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు గ్రామంలోని పలువురు వృద్ధులకు ఆధార్ కార్డులో తప్పుగా వయస్సు నమోదు అయ్యి ఉండడం వలన ఇబ్బందులు తలెత్తేయని తన దృష్టికి వచ్చిందని దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మండల టిడిపి కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ...



**గూడూరు ( మనసులో మాట ) జూన్ 01:**

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం ఉదయం 10 గంటలకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలతో సొంత ఖర్చులతో ప్రతినెల నిరంతరాయంగా కొనసాగిస్తున్న కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ షరీనా చేతుల మీదగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నిరుపేదలైన బాలింతలకు,100 మందికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ దేవుడు ఆశీస్సులతో దాతల సహాయ సహకారంతో అలాగే ఈరోజు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు మా సభ్యులు సహాయ సహకారాలతోనే ప్రతి నెల క్రమం తప్పకుండా నిరంతరాయంగా హాస్పిటల్ నందు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని నిరుపేదలు ఎక్కడుంటే అక్కడ మా కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని తెలియజేశారు. ఈరోజు,డాక్టర్ షరీనా మాట్లాడుతూ: కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినెల ప్రభుత్వ హాస్పిటల్ నందు క్రమం తప్పకుండా బాలింతలకు, పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషమని దూర ప్రాంతాల నుండి హాస్పిటల్ కి వచ్చే పేద ప్రజలకు ట్రస్ట్ సభ్యుల వారు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమాజ సేవ చేతిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



**పలమనేరు జూన్ 1( మనసులో మాట):**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించవలెనని ఆదేశించారు. మే 30వ తేదీ శని వారం ఉదయం పట్టణంలోని ఓం శక్తి గుడి, ఎద్దుల చెరువు, కాకాతోపు తదితర ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి మాట్లాడుతూ..... పలమనేరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మరింత మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహణకై తగు చర్యలు తీసుకుంటామన్నారు. సానిటరీ సెక్రటరీలు ద్వారా ఎప్పటికప్పుడు క్లీనింగ్, బ్లీచింగ్ కాలువల పూడిక తీత పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యనికి ప్రజల ఆరోగ్యానికి పెద్ద పేట వేస్తుందని తెలిపారు. ఆరోగ్య ప్రమాణాల విషయమై మరింత కృషి చేస్తారు. స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ కై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వార్డుల వారీగా ఒక నిర్దిష్ట ప్రణాళికల ప్రకారం అన్ని చిన్న మధ్య పెద్ద కాలువల పూడికతీత పనులు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డు సచివాలయ సెక్రటరీలు ద్వారా జూన్2026 మాసపు పెన్షన్లు 16 26 ఉదయం 6 గంటల నుండి సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి 100 శాతం పంపిణీ చేయాలని తెలిపారు. ఈ మొత్తం పెన్షన్లు 4448 కు గాను 3910 మంది లబ్ధిదారులకు 89 శాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టిపిఓ ఇందిరా, సానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి నాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా అవ్వ.. తాతలకు పెన్షన్ పంపిణీ



**ఇందుకూరి పేట, జూన్-1,(మనసులో మాట)**

'నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో ఒకటో తేదీన పెన్షన్ల పండుగ అత్యంత ఉత్సాహంగా జరిగింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని అవ్వాతాతలు, లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల అధ్యక్షుడు ఏకొల్లు పవన్ రెడ్డి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు వారి చేతుల మీదుగ పెన్షన్ నగదును అందజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు కేవలం రెండు నెలల స్వల్ప వ్యవధిలోనే కొత్త పెన్షన్లను మంజూరు చేయించి, ఈ కార్యక్రమం ద్వారా వారికి పంపిణీ చేయడం విశేషం. ఒకటో తేదీ ఉదయాన్నే పెన్షన్ డబ్బులు చేతికి అందడం, అలాగే కొత్త పెన్షన్లు కూడా వెంటనే మంజూరు

# గ్యారంపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ చెన్నకేశవులు



**పీలేరు మనసులో మాట జూన్ 1**

తిరుపతి జిల్లా వెంకటగిరి ఆంధ్ర ప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసిన డాక్టర్. చెన్నకేశవులు పదోన్నతి పై సోమవారం కెవిపల్లి మండలం గ్యారంపల్లి లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన ప్రిన్సిపాల్ చెన్నకేశవులును అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ చెన్నకేశవులు మాట్లాడుతూ కళాశాలలో మునుపటిలాగా 100% ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని తెలిపారు . అనంతరం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు . కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ ఆంజనేయులు పదోన్నతి పై వెంకటగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ అయ్యారు. విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తామని త్వరలోనే కళాశాలకు ప్రహరీ గోడ నిర్మిస్తామని తెలియజేశారు.

---

# అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి: డి.పి. పోలయ్య



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 01:**

వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలను దెబ్బతీసే అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం నాడు గూడూరు రిటైర్డ్ అధికారుల భవనం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలక వర్గాలు సంక్షోభంలోకి నెడుతున్నాయని విమర్శించారు. రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు లేక, అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్యలు పాలవుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో సుమారు 1,40,000 మంది రైతులు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి కేంద్రం పూనుకుందని దుయ్యబట్టారు. 2026 ఫిబ్రవరిలో అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశద్రోహకరమని, ఆహార భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ఈ ఒప్పందంతో వ్యవసాయ, పాడి, ఆక్వారంగాలు, రైతాంగం మరింత సంక్షోభంలో పడతాయని అన్నారు. ఈ ఒప్పందం అసమాన ఒప్పందమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 45 లక్షల కోట్లు (500 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికా వస్తువులు మన దేశంలోకి దిగుమతి కానున్నాయని, వాటిపై దిగుమతి సుంకం లేదని, కానీ మన దేశ వస్తువులు అమెరికాలో అమ్మాలంటే మాత్రం 15% సుంకాలు చెల్లించాలని అన్నారు. అంతేకాకుండా రష్యా నుండి తక్కువ ధరకు వస్తున్న ముడి చమురు దిగుమతులపై కూడా అమెరికా ఆంక్షలు విధించిందని తెలిపారు. అమెరికా నుండి సోయాబీన్ ఆయిల్, సోయాబీన్ చెక్క దిగుమతి కానుందని, దీనితో సోయాబీన్ పండించే మన దేశ 40 లక్షల రైతు కుటుంబాలు ఏం కావాలని ప్రశ్నించారు. పత్తిపై ఉన్న 11% దిగుమతి సుంకాన్ని కేంద్రం రద్దు చేయడంతో విదేశీ పత్తికి గేట్లు బార్ల తెరవడంతో మన పత్తి రైతులు సుమారు 36,518 కోట్లు నష్టపోయారని అన్నారు. సోయాబీన్, పత్తి, చెరకు, మొక్కజొన్న, యాపిల్, డ్రై ఫ్రూట్స్, పప్పు ధాన్యాలు పండించే రైతులు, పాడి, ఆక్వా రంగ రైతులు ఈ ఒప్పందంతో తీవ్రంగా నష్టపోతారని, వెంటనే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డి పి పోలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అమెజాన్, బేయర్ వంటి కంపెనీలు విత్తన వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు ,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శి డి నవకోటి,ఎం అనిల్,నాయకులు రత్నయ్య లు పాల్గొన్నారు.